


తెలంగాణ
శాసనసభ
తెలుగు దినపత్రిక

జిల్లా అనుబంధం

‖ గురువారం 10 అక్టోబర్ - 2024 ‖ పేజీలు : 4

# ప్రజాసేవలో ముందున్న వల్లంల సంతోష్ యాదవ్

## యరగండ్లపల్లి గ్రామాభివృద్ధే లక్ష్యంగా దూసుకెళ్తున్న సంతోష్

## సామాజిక కార్యకర్త సంతోష్‌కి పలువురి అభినందనలు







### యువతను ప్రోత్సహిస్తా: వల్లంల సంతోష్ యాదవ్

నా స్వగ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుంచాలన్న లక్ష్యంగా ముందుకెళ్తున్నా. యరగండ్లపల్లిని ఆదర్శంగా, సుందర గ్రామంగా తీర్చిదిద్దేందుకు నా శాయాశక్తులా కృషి చేస్తా. అలాగే గ్రామ యువత వివిధ రంగాల్లో రాణించడమే లక్ష్యంగా వారిని ప్రోత్సహిస్తా. ప్రజల ఆశీర్వాదంతో వారిసేవలో పరితపిస్తా. పెద్దలు సహకరిస్తే ప్రజలకు ప్రత్యక్షంగా సేవ చేయడానికి మరిన్ని కార్యక్రమాలు చేస్తా. ప్రత్యక్ష రాజకీయాల్లోనూ రాణించేందుకు కృషి చేస్తా.

**శాసన సభ ప్రతి నిధి (పోల గోని రాజేష్ ) :** ప్రజాసేవే లక్ష్యంగా, వారిసేవలోనే తరించాలన్న తపనతో యువజన నాయకుడు వల్లంల సంతోష్ ముందుకెళు_న్నారు. సామాజిక కార్యకర్తగా, ప్రజలందరి ఆప్తుడిగా, పేదల పాలిటివరంలా మర్రిగూడ మండలం లో వల్లంల సంతోష్ అందరి కీ సుపరిచితుడే. యరగండ్ల పల్లికి చెందిన సంతోష్ ప్రజలకు తనవంతు సాయం అందిస్తూ అందరి మన్ననలను పొందుతున్నారు.

### గ్రామాభివృద్ధి లక్ష్యమంటూ...

సొంతవూరిపై మమకారంతో యరగండ్లపల్లిని అభివృద్ధి పథంలో ముందుంచాలన్న లక్ష్యం సంతోష్ పలు సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఊరిలోని 25 ప్రధాన కూడళ్లు, దేవాలయాల ఆవరణలో తన సొంత ఖర్చులతో సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేయించారు సంతోష్. ఇవే కాకుండా యువతను ప్రోత్సహించడమే లక్ష్యంగా వివిధ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టబోతున్నట్లు చెబుతున్నారు. సంతోష్ చేపబడుతున్న కార్యక్రమాలకు గ్రామస్థులంతా ఆయనకు బ్రహ్మరథం పడుతున్నారు. సొంత పైసలతో గ్రామ పురోగతికి పాటుపడుతుండటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### సంతోష్ సేవలు అభినందనీయం: గ్రామస్థులు

యరగండ్లపల్లి గ్రామంలో సామాజిక కార్యకర్త, యువజన నేత సంతోష్ యాదవ్ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయం. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా ఆయన తీసుకుంటున్న చర్యలు బాగున్నాయి. కూడళ్లలో అందరూ ఒకచోట కలిసి కూర్చునేందుకు వీలుగా బెంచీలు ఏర్పాటు చేయడం బాగుంది. అలాగే ఆలయాల్లో పరిశుభ్రతకు పెద్దపీట వేస్తూ, భక్తులు కూర్చోడానికి సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేశారు ఇదెంతో సంతోషాన్నిస్తోంది. సంతోష్‌కు భగవంతుడు మరింత శక్తిసామర్థ్యాలు ఇవ్వాలని కోరుకుంటున్నాం.

## కేతావత్ మోతా నాయక్ మృతి బాధాకరం



**దేవరకొండ అక్టోబర్ 09 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** చందంపేట మండలం యపాలబాయి తండాకు చెందిన కేతావత్ మోతా నాయక్ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం మోతా నాయక్ మృతి దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... మోతా నాయక్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.మోతా నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట మాజీ జడ్పీటీసీ బొయపల్లి శ్రీనివాస్ గౌడ్, రమావత్ ఉమెందర్,రమావత్ తులిసిరామ్, కేతవత్ బుజ్జి, వద్య్ర బాలు,బొడ్డుపల్లి కృష్ణ,శ్రీను,తదితరులు ఉన్నారు.

## బృందావన కాలనీ నవరాత్రి ఉత్సవాలలో మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్





**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 9 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని బృందావన్ కాలనీలో దేవి నవరాత్రులు ఉత్సవాలలో భాగంగా బుధవారం నాడు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సరస్వతి అవతారంలో దర్శనం ఇచ్చిన అమ్మవారు. విద్యార్థులకు నాట్ బుక్స్,పెన్నులు అందించడం జరిగింది. అమ్మవారి సేవకు హాజరైన వారిలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహ్మారెడ్డి. బోస్ పల్లి ప్రతాప్, ముత్యాల భాస్కర్, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కౌన్సిలర్స్, రంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు జక్క రవీందర్ రెడ్డి, భవాని భక్తులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# బతుకమ్మ వేడుకలు.





**తుర్కయంజాల్, అక్టోబర్ 09(శాసన సభ ) :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దంపట్టే బతుకమ్మ వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. తీరొక్క పూలతో చేసిన బతుకమ్మలతో పల్లెలు, పట్టణాలన్నీ వర్ణరంజితమయ్యాయి. బతుకమ్మ వేడుకల్లో భాగంగా తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలో ని తొర్రూర్ లోని ఫంక్షన్ హాల్ మున్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి అధ్యక్షతన బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూబతుకమ్మ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని పేర్కొన్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు నూనెలు సబ్బులు ఏకరూప దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అమరేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ అసోసియేషన్ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ శివ కుమార్, ఫ్లోర్ లీడర్ కోసికే ఐలయ్య, కౌన్సిలర్లు, బొక్క రవీందర్ రెడ్డి, నక్క శివలింగం గౌడ్, మర్రి మాధవి మహేందర్ రెడ్డి, కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి,నారని కవిత శేఖర్ గౌడ్,రేవల్లే హరిత యాదగిరి,

## మంచాల మండలనూతన సిఐగా ఏ. మధు





**మంచాల, అక్టోబర్ 9 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** మంచాల మండల నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఎ. మధు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సిఐగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అసాంఘిక కార్యక్రమాలపై గట్టి చర్యలు చేపడతానని,శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తానన్నారు. గుట్కా, పేకాట, ఇసుక అక్రమ రవాణాకు సంబంధించిన విషయాలలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తేలేదన్నారు. ముఖ్యంగా జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటానని తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన సిఐకు సర్కిల్ పరిధిలో ఉన్న ఎస్ఐలు, సిబ్బంది శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం మండలంలోని శాంతిభద్రతల విషయమై చర్చించారు. బాలాపూర్ నుండి డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ (డి ఐ) గా విధులు నిర్వహించిన నేను మంచాల మండలానికి నూతన సీఐగా వచ్చానన్నారు. గతంలో మంచాల మండల సిఐగా పనిచేసిన బాబ్యానాయక్ ఉప్పల్ పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్లినట్టు తెలిపారు.

## అమ్మవారి సన్నిధిలో చిన్నారులకు అక్షరాభ్యాసం





**చండూర్ అక్టోబర్ 9 (శాసనసభ న్యూస్) :** చండూరు పట్టణంలోని శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయములో ప్రతిష్టితమైన శ్రీ రాజరాజేశ్వరి దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి వివిధ అలంకారాలు, పూజలు, నైవేద్యాలతో అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవోపేతంగా జరుపబడుచున్నవి. అందులో భాగంగా బుధవారంరోజు అమ్మవారు శ్రీ సరస్వతీ దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఈనాటి పూజా కార్యక్రమంలో దేవాలయ ట్రస్ట్ చైర్మన్ కోమటి వీరేశం-భారతి దంపతులు పాల్గొన్నారు. సరస్వతి దేవి అమ్మవారి సన్నిధిలో పలువురు చిన్నారులకు ఆలయ పురోహితులు గుర్రం సత్యనారాయణ ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం చేయించారు. అక్షరాభ్యాసం చేసిన చిన్నారులకు పలకలు, పెన్నులు నోటు పుస్తకాలను గీతా విద్యాలయం కరస్పాండెంట్ శ్రీ పోలోజు నర్సింహ్మాచారి గారు కానుకగా అందజేశారు.ఇట్టి కార్యక్రమంలో... ఆలయ కమిటీ చైర్మన్ రావిరాల నగేష్, పద్మశాలిసంఘం గౌరవ అధ్యక్షులు పులిపాటి ప్రసన్న, అధ్యక్షులు గుర్రం బిక్షమయ్య, కార్యదర్శి శ్రీనివాసులు, చేనేత కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు తిరందాసు శ్రీనివాసులు, అధ్యక్షులు రాపోలు వెంకటేశం, మార్కండేయ యువజన సంఘం అధ్యక్షుడు గంజి గంగాధర్, అశోక్, కలిమికొండ కిరణ్, భాస్కర్, చిట్టిప్రోలు మహేష్, గంజి బిక్షం, ముషం గణేష్,సురేష్, ఎలె గణేష్, చెరిపెల్లి రాము దేవాలయంభజన బృందం సభ్యులు రాపోలు లక్ష్మయ్య పులిపాటి గోపయ్య పగిడిమర్రి కేశవులు తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి దేవి అలంకరణ అవతారంలో అమ్మవారు

- హెూమంలో పాల్గొన్న మాస మంజుల భాస్కర్ దంపతులు
- భారీగా భక్తులకు అన్నదానం నిర్వహణ





**చింతపల్లి, అక్టోబర్ 9 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** దేవీ నవరాత్రులు చింతపల్లి మండలం వెంకటేశ్వర నగర్ శ్రీ రామలింగేశ్వర ఆలయంలో అంగరంగ వైభవంగా కోనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఏడో రోజు అమ్మవారు భక్తులకు శ్రీ సరస్వతీ దేవి అలంకారం అవతారంలో సప్తమి తిథి, మూల నక్షత్రం రోజు అమ్మవారు చదువుల తల్లి శ్రీ సరస్వతీ దేవిగా దర్శనమిచ్చారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం హెూమంలో పాల్గొన్న మాస మంజుల భాస్కర్ దంపతులు. ఈ సందర్భంగా మాస భాస్కర్ మాట్లాడుతూ అమ్మవారి జన్మ నక్షత్రం మూల నక్షత్రం రోజు అమ్మ వారిని సరస్వతీ దేవిగా ఆరాధిస్తామన్నారు.సరస్వతీదేవి అలంకార విశిష్టత త్రిశక్తి స్వరూపిణియైన దుర్గాదేవి తనలోని నిజరూపాన్ని సాక్షాత్కరింప చేయడమే మూల నక్షత్రం నాడు చేసే అలంకార విశిష్టత. చింతామణి, జ్ఞాన, నీల, ఘట, కిణి, అంతరిక్ష, మహా సరస్వతులుగా ఆ చదువుల తల్లిని ప్రార్థిస్తే జ్ఞానానికి లోటుండదు.బొమ్మల కొలువు ఈనాటి నుండి తెలుగు ప్రజలు బొమ్మల కొలువులు పెట్టి, పేరంటాలతో సందడి చేస్తారు. చదువుకునే విద్యార్థులు ఈ రోజు పుస్తకాలను అమ్మ చెంత ఉంచి పూజిస్తారు. గోవిందు పద్మ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు బుక్కులు, పెన్నులు, పలకలు, పెన్సిల్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అమరవాది లక్ష్మీనారాయణ మాది ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వరలక్ష్మి దేవస్థానం కమిటీ చైర్మన్ మాస మంజుల భాస్కర్, రామిని నగేష్, గోపాల్, గోవిందరాజు, సౌజన్య, వెంకటేష్, సుధారాణి, నరేష్, రత్నాల వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఈ-ఆఫీసు విధానం ద్వారానే ఫైల్స్ కదలాలి - రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక





**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ అక్టోబర్ 9 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** ఈ ఆఫీసు విధానంలో వచ్చిన ఫైళ్లను పరిశీలిస్తామని కలెక్టర్ శశాంక స్పష్టం చేశారు. బుధవారం సమీకృత సముదాయ భవనంలో జిల్లా అధికారులతో సమవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ-ఆఫీసు ద్వారా వచ్చిన ఫైళ్లను మాత్రమే పరిశీలిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. పరిపాలన అంశాల్లో వ్యవహరించాల్సిన విధానాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఫైళ్ళ విషయంలో చివరి నిమిషం వరకు ఆలస్యం చేసి, తదనంతరం ఫైళ్ళ ఆలస్యానికి కారణమౌతూ నిర్వీర్యం చేసే అధికారులపై చర్యలు తప్పవన్నారు. జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, సెక్షన్ అధికారుల వరకు ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఇప్పటి వరకు ఈ-ఫైల్ విధానంలో ట్రైనింగ్ తీసుకోని టోకన్లు అందుకోలేని అధికారులు త్వరతిగతిని ఈ-ఆఫీస్ టోకన్ లు కొనుగోలు చేయాలని తెలిపారు.ప్రతి శాఖకు సంబంధించిన మెయిలింగ్ నిర్వహాణ విధానంలో కూడా అధికారిక ఇమెయిల్ వాడాలని తెలిపారు.ఇప్పటికే ప్రాథమిక దశలో ఈ-ఆఫీస్ నిర్వహణపై రెండు దఫాలుగా జిల్లా వివిధ శాఖల అధికారులకు, శాఖల సిబ్బందికి శిక్షణ ఇచ్చామని తెలిపారు. జిల్లాలో అమలుపరుస్తున్న ఈ-ఆఫీస్ ప్రణాళికలను వివిధ శాఖలతో రూపొందించి అమలుపరుస్తున్న కార్యాచరణ ప్రణాళికల సాంకేతిక పరిజ్ఞానాన్ని అన్ని శాఖలకు అందించామని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో డిఆర్ఓ సంగీత, జిల్లా పరిషత్ సీఈవో కృష్ణ రెడ్డి, ఎన్. ఐ.సి. అధికారి స్వర్ణలత, జిల్లా అధికారులు, తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ కనుకదుర్గ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నదాన కార్యక్రమం





**చండూర్ అక్టోబర్ 9(శాసనసభ న్యూస్) :** చండూర్ మున్సిపాలిటీ పరిధిలోని అంగడి పేట గ్రామంలో బస్టాండ్ దగ్గర శ్రీశ్రీశ్రీ కనుకదుర్గ దేవి నవరాత్రి ఉత్సవాలు అనంత శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో 6వ వార్షికోత్సవం సందర్భంగా 7వ రోజు అమ్మవారు శ్రీ సరస్వతీ దేవి అవతారములో కొలువు తీరిన దుర్గా దేవి. బుధవారం రోజు చండూర్ & నాంపల్లి గాంధీజీ విద్యా సంస్థల అధినేత కోడి శ్రీనివాసులు సహకారం తో అన్నదానం కార్యక్రమం నిర్వహించగా గ్రామ, పటణ ప్రజలు అధికం సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాద నైవేద్యం స్వీకరించారు. ఈరోజు అన్నదాన కార్యక్రమాని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ శ్రీశ్రీశ్రీ కనుకదుర్గ యుత్ అసోసియేషన్ ధన్యవాదాలు తెలిపారు.

# ఇచ్చిన మాట నిలుపుకోలేని ముఖ్యమంత్రి - ఇర్గి. శ్రీశైలం



**చండూర్ అక్టోబర్ 9 (శాసనసభ న్యూస్):** సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించి ఇచ్చిన ప్రతి నోటిఫికేషన్ లో వర్గీకరణ చేస్తామని అసెంబ్లీలో హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి 11062 టీచర్ పోస్టులు ఎస్సీ వర్గీకరణ లేకుండా అమలు చేయడం మాదిగ జాతికి నమ్మకద్రోహం చేయడమే అవుతుందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇర్గి శ్రీశైలం అన్నారు. బుధవారం రోజు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ లీడర్స్, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు, మాదిగ జాతి ప్రజలు, నిరుద్యోగుల సంఘాలు పాల్గొన్నారు.

